శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## డబ్లింగ్,డూప్లికేట్ ఓట్లు డేటాను కలెక్టర్‌కు ఇచ్చిన నారాయణ



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త** మాజీమంత్రి పొంగూరు నారాయణ జిల్లా కలెక్టర్ ఎం.హ రి నారాయణన్ కలెక్టర్ కార్యాలయంలో కలిశారు.కలెక్టర్ కు 1000దొంగ ఓట్లను,డబ్లింగ్,డూప్లికేట్ ఓట్లు గుర్తించి ఆ డేటాను కలెక్టర్‌కి ఇవ్వడం జరిగిందని మాజీమంత్రి నారాయణ తెలిపారు.ఎప్పటికప్పుడు అన్లైన్ చేస్తూ ఉండడంతో ఎప్పటికప్పుడు ఫామ్6,7 ఫార్మెట్ సబ్మిట్‌చేస్తున్నామని తెలిపారు.గత మూడు వారాల నుండి ఎలక్షన్ కమీషనర్‌ని కలవడం జరుగుతుందని బిఎల్‌వోలు,రాజకీయ నాయకుల ఒత్తిడితో లోనున్నారని అది కరెక్ట్ కాదని తెలిపారు.నిష్పక్షపాతంగా చేయండి అని కలెక్టర్‌కి అధికారులకి కమిషనర్‌కి బిఎల్‌ఓలకి మందు నుండి చెబుతూ ఉఆన్నరనిజీవో ఎర్రర్‌తో ఒక్క దొంగ ఓటు కూడా మాకు వద్దని తెలిపారు.బిఎల్‌ఏలు చాలా చక్కగా ఎక్స సైజ్ చేసి ఈ డేటాను తీశారని తెలిపారు.డూప్లికేట్ ఓట్లు,డబుల్ ఓట్లు,అని చక్కగా డేటా తీసి కలెక్టర్‌కు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి స్కూల్ నందు వసంతపంచమి వేడుకలు



ఉలవపాడు, ఫిబ్రవరి14,ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉలవపాడులోని శ్రీసాయి స్కూల్‌నందు వసంతపంచమి సందర్భంగా అక్షరాభ్యాసం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చదువుల తల్లి సరస్వతిదేవికి ఘనంగా పూజలు నిర్వహించారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుకుని సరస్వతిదేవి దీవెనలు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మోనిక మాట్లాడుతూ 2020సంవత్సరంలో ఉలవపాడు మండలంలో మొట్టమొదటిసారిగా వసంతపంచమి రోజు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శ్రీసాయి స్కూల్ నందు ప్రారంభించడం,ఇప్పటికీ కొనసాగుతుండడం ఆనందంగా ఉందని తెలిపారు.చదువుల తల్లి సరస్వతి దేవి దీవెనలు బిడ్డకు అండగా, మెండుగా ఉండాలని ఆమె కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,తల్లిదండ్రులు,విద్యార్థినీవిద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మార్చిలో రాజకీయ వాటా కోసం నెల్లూరులో మాదిగల రాజకీయ గర్జన



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త** మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత, ఎస్సీల్లో జ నాభా ప్రాతిపదికన మాదిగల రాజకీయ వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు నగరంలో మార్చిలో మాదిగల రాజకీయ గర్జనను నిర్వ హిస్తుననట్లు మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు తెలిపారు. స్థాని క అంబేద్కర్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చే సిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవుల్లో జనాభా ప్రతిపాదికన సీట్లు మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని, మాదిగ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని, నెల్లూరు కార్పొరేషన్‌లో ఎస్సీలకు కేటాయించిన రిజర్వేషన్ స్థానాల్లో మాదిగలకు సమాన వాటా కల్పించాలన్నారు. నెల్లూరు జిల్లాలో రెండు స్థానాలు ఎస్సీలకు రిజర్వు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మన ఎమ్మార్పీఎస్ కండువాలను ఆవిష్కరించారు. సంఘ లీగల్ అడ్వైజర్‌గా శ్రీరామ్ మురళీకృష్ణ, రాష్ట్ర కార్యదర్శిగా సిద్దవరపు పెంచలయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులుగా ముట్లూరు సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వంగపూడి రవి, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రత్నం, ఏపీ ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా నాయకులు ఏలపల్లి శ్రీనివాస్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకులూరి శ్రీనివాసులు, మీడియా ఇన్‌చార్జి సగిలి గురవయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు వన్నం కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పైడిపాటి వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు పల్లల కార్తీక్, జిల్లా కార్యదర్శి రమణయ్య, తీపి గూడూరు మండల అధ్యక్షులు తాళ్లూరి పృద్వి, పొదలకూరు మండల అధ్యక్షులు తాళ్లపాక ఏడుకొండలు, నగర మహిళా అధ్యక్షురాలు పైడిపాటి తులసి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి విడుదలైన అపె క్లాసిక్ ఎల్‌డిఎక్స్ ప్లస్ కార్గో వాహనం



**నెల్లూరు,ఫిబ్రవరి14 ప్రభాతవార్త–విద్య** ఆటో తయారీ రంగంలో వినియోగదారుల మన్ననలను అందుకున్న అపె నుండి నూతన క్లాసిక్ ఎల్‌డిఎక్స్ ప్లస్ కార్గో వాహనం నగర మార్కెట్‌లోకి విడుదలైంది. బుధవారం నగరంలోని స్థానిక అయ్యప్పగుడి సెంటర్‌లోని అపె ఆథరైజడ్ డీలర్ విజన్ ఆటోమెబైల్స్ షోరూంలో నిర్వహించిన ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా షోరూం అధినేత కె.పూర్ణచంద్ పాల్గొన్ని వాహనాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నెల్లూరు,ప్రకాశం జిల్లాలో తాము అపెకి ఆథరైజడ్ డీలర్స్‌గా సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆపె నుండి క్లాసిక్ వామనం విడుదలై ఘనవిజయం సాధించి ఏడాది పూరైన సందర్భంగా వినియోగదారులకు నూతన రాయితీలను అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం నూతనంగా విడుదలైన వాహనం అత్యుత్తమ శ్రేణి మైలేజీని కలిగి ఉంటుందన్నారు. అదరికి అందుబాటు ధరల్లో వామనానలు అందిస్తూ నాణ్యమైన సర్వీసును అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం రఘురామ్, శ్రీరాం ఆర్‌బిఎం స్వామి, ఫైనాన్స్ సంస్దల నిర్వాహకులు, విజన్ ఆటోమెబైల్స్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెయియి ఫలితాల్లో ఆకాష్ విద్యార్థుల ప్రతిభ




**నెల్లూరు,ఫిబ్రవరి14 ప్రభాతవార్త–విద్య** ఎన్‌టిఏ విడుదల చేసిన జేఇఇ మెయిన్స్ ఫేస్–1 2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక ఆకాష్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. జె.హర్షవర్ధన్ 99.82శాతం, జి.ప్రతాప్‌నాయుడు 99.42శాతం, జె.లోకేష్99.24శాతం, విక్రమ్‌రెడ్డి97.29శాతం,దివ్యశ్రీ97.18శాతం, సాయి జోతిర్మయి 97.05శాతం సాదించి సత్తా చాటారు.ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు తమ విద్యార్దులు ఒకే క్యాంపస్‌నుండి 95కుపైగా పర్సంటైల్స్‌ను 13మంది 90కిపైగా పర్సంటైల్స్‌ను 17మంది సాధించి విజయకేతనం ఎగురవేశారన్నారు. ఇందుకు సహకరించిన అందరికి ధన్యవాదాలుతెలిపారు. అనంతరం పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ హెడ్ హనుమాన్ ప్రసాద్, అనిల్, బ్రాంచ్‌హెడ్ రాజశేఖర్, సిబ్బంది యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలకు కావ్య కృష్ణారెడ్డిని ఆహ్వానించిన బృందావనం వాసులు

**కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకోవాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డిని కావలి బృందావనం కాలనీ వాసులు కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు.కావ్య నివాసానికి బృందావనం కాలనీ వాసులు ఎక్కువ మంది తరలివెళ్లి ఆయనను ఆహ్వానించారు. ఆయనతో కొంతసేపు ఆప్యాయంగా ముచ్చటించారు. బృందావనం కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు,కొండబిట్రగుంట చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి ఆధ్వర్యంలో బృందావనం కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు సీఎం కృషి



**ముత్తుకూరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త** రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.సోమవారం ముత్తుకూరు మండలం పంటపాలెం గ్రామంలో 650కోట్ల ఖర్చుతో నిర్మించిన అన్నా ఒలియో ఎడిబుల్ అయిల్ ప్రొసెసింగ్ యూనిట్‌ను రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినూత్న ఆలోచనతో ఆంధ్రరాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు ప్రధానకారణం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం,సాధనికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి పేర్కొ న్నారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన కమిటీ సమావేశంలో 5765కోట్లకు ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకుని,3921కోట్ల రూపాయలతో,75శాతం ప్రగతి సాధించినట్లు మంత్రి వివరించారు.వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో 8ఫామ్ అయిల్ ఫ్యాక్టరీలు,వైయస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో 4ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీలను నిర్మించుకోగలిగామన్నారు.ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు అంచెలంచలుగా ఎదగడం ద్వారా రాష్ట్రంలో రైతులు గిట్టుబాటు ధర రావడం,స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగలిగామన్నారు.రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు అనువైన వాతావరణం ఉందని,పరిశ్రమలు నెలకొల్పాలని ముఖ్యమంత్రి పిలుపుని చ్చారని,ముఖ్యమంత్రి మాటగా మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బిల్లి కళ్యాణ్ చక్రవర్తి ,ఇండస్ట్రీస్ జిఎం సుధాకర్,హార్టికల్చరల్ ఆఫీసర్ శ్రీనివాసరావు,జిల్లా అధికారులు,విర్చువల్ ఐఎఫ్ఎస్ సెక్రటరీ చిరంజీవి,ఫుడ్‌ప్రాసెసింగ్ సిఈవో శ్రీధర్,ఆంధ్రా యునివర్సిటీ వైస్‌చాన్స లర్ ప్రసాద్‌రెడ్డి,మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,స్థానిక సర్పంచ్‌ఆలపాక సీనయ్య,సుధాకర్‌రెడ్డి ,ప్రభాకర్ నాయుడు,ఉపసర్పంచ్ బ్రహ్మానందం,ఎంపీటీసీ విజయకుమార్‌రెడ్డి,మాజీ జెడ్పిటిసి నెల్లూరు శివప్రసాద్,ఎంపీపీ గండవరం సుగుణ,దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి,చెంగారెడ్డి పాల్గొన్నారు.

# నోటుతో ఓటు కొనుగోలు...అధికారంతో లక్షల దోపిడీ




**నెల్లూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త–వైద్యం** వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు లక్షలాది కోట్లరూపాయల ప్రజాధనాన్ని దోపిడీచేశారని, రానున్న ఎన్నికల్లో మరలా ఓట్లు అడిగేందుకు రాబో తున్నారని, ఓటు కొనుగోలు కోసం డబ్బులు ఇచ్చి, వారు అధికారంలోకి వచ్చిన తరువాత, పన్నులపేరుతో మన ధనాన్ని లక్షలాది రూపాయలు దోచుకుంటారని భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ పేర్కొన్నాడు. బుధవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో భరత్ కుమార్ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం సమీపిస్తున్న సమయంలో ఈనెల 22 నుంచి వైసీపీ రాష్ట్రంలో చేస్తున్న దమనకాండలను ప్రజలకు తెలియచేసేందుకు, ప్రజాపోరు కార్యక్రమాన్ని చెపడుతున్నామన్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నుంచి వైసీపీ అరాచకాలను ఇంటింటికి వెళ్ళి వివరిస్తామని, దానితోపాటు బీజేపీ అందిస్తోన్న సంక్షేమ పథకాలను సైతం తెలియచేస్తామన్నాడు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు ఇక్కడే పోటీ చేస్తానన్నవారి అంచనాలు తలక్రిందులైనాయని, వైసీపీ ఒక్కసీటుని దక్కించుకోలేని పరిస్థితులు ఈ జిల్లాలో నెలకొనిఉన్నాయని, ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు టీడీపీలో చేరడం జరిగిందని, ఆపార్టీ పతనం ఇప్పటికే మొదలైందన్నాడు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు తెగబడి కొండలు, ఇసుక, మట్టి, గ్రావెల్, క్వాడ్జలను యధేచ్ఛగా దోచుకుని, దాచుకున్నారని ఆయన ఆరోపించాడు. తెగబలిసిన ఎమ్మెల్యేలని తరుముకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నాడు. ఇంత దుర్మార్గమైన ప్రభుత్వం గతంలో ఏన్నడూ చూడలేదన్నాడు. దుర్మార్గాలు, అరాచకాలు, హత్యలు, దౌర్జన్యాలు చేసిన ఎమ్మెల్యేలను, వైసీపీపాలనను ప్రజలు గమనిస్తున్నారన్నాడు. ఈ జిల్లామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కొండలని దోచుకోవడమే కాకుండా, కోర్టులోనే దొంగతనం చేయించిన ఘనుడు అని గుండ్లపల్లి ధ్వజమెత్తాడు. జిల్లాలో ఎంతఖర్చు పెట్టినా గెలిచేప్రసక్తే లేదన్నాడు. వైసీపీ నేతలకు ఎస్ బాస్ అనే అధికారులను మార్చేతున్నారని, చిత్తూరు జిల్లా ఎస్పీ రిష్యాంత్‌రెడ్డి దారుణంగా ప్రవర్తిస్తున్నాడన్నాడు. టాస్క్‌ఫోర్స్ అధికారిగా ఆయనని నియమించి ప్రతిపక్షాలపై దాడులను చేయిస్తోందని విమర్శించాడు. రాష్ట్రవ్యాప్తంగా మంత్రులై సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విడదల రజనీలకి సైతం రెండు, మూడుచోట్ల దొంగ ఓట్లు చేర్చుకున్నారని భరత్‌కుమార్ ఆరోపించి, అందుకు సంబంధించిన ఆధారాలను చూపిస్తూ, ఇంతకంటే దుర్మార్గమైన ప్రభుత్వం మరోటి లేదన్నాడు. అధికారులారా మీరు ప్రజాప్రతినిధులని గుర్తుంచుకోని ప్రజలకు సేవచేయాలని, పార్టీ నేతలకి సేవచేసే వాళ్ళని అధికారం మారినవెంటనే సస్పెండ్ చేసి, జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించాడు. బోగోలు మండలంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వభూమిని ఆక్రమించిన లేఅవుట్లు వేసిన ఘనుడన్నాడు. వైసీపీ ప్రభుత్వ పెద్దలకు ఎప్పుడో కట్టిన టిడ్కో ఇళ్ళు ఇవ్వడం, ఇది ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓట్లకోసం పంపిణీ చేస్తున్నాడని ఆయన మండిపడ్డాడు. రాష్ట్రంలో కేంద్రం ఇచ్చిన నిధులు, పంచాయతీ నిధులను సైతం తినేసి, గ్రామాలను నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నాడు. దేశ అభ్యున్నతికోసం నరేంద్రమోదీ అనేక సంస్కరణలను తీసుకురావడంతో ప్రపంచదేశాలు ఆయనని కొనియాడుతున్నాయని భరత్‌కుమార్ తెలిపాడు. బైరి శ్రీనివాసులు, భాస్కర్‌గౌడ్, చిలకా ప్రవీణ్, చచ్చాల ప్రసాద్, గుత్తా అశోక్‌నాయుడు, యాకసిరి ఫణిరాజు, నారాయణరావు. శ్రీకాంత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీజేపీ అధ్యక్షురాలు నగరానికి రాక గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు జిల్లా పర్యటనలో భాగంగా దగ్గుబాటి పురంధ్రీశ్వరీ నగరానికి రానున్నారని భారతీయ జనతాపార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ తెలిపాడు. అందులో భాగంగా ముఖ్య కార్యకర్తలు, బూత్‌లెవల్ కార్యకర్తలు, శక్తికేంద్రాలతో సహ సమావేశమై వారిందరికి దిశ నిర్దేశం చేస్తారని తెలిపాడు.

# ఆత్మకూరును అభివృద్ధిపథంలో నడిపిస్తా




**అనంతసాగరం ,ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపే ఒదుకు తాను శాయశక్తులా కృషిచేస్తానని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల సంక్షేమానికి, అందరూ సంతోషంగా ఉండేందుకు, అందరి సౌలభ్యం కోసం అనేఁ0258క పథకాలు అమలుచేశారని, వ్యవస్థలు ఏర్పాటుచేశారని, సంస్కరణలు తెచ్చారని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అనంతసాగరంలో విక్రమ్‌రెడ్డి జిల్లాపరిత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మతోకలిసి విజయీభవయాత్ర నిర్వహించారు. ఆయన గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అభివాదం చేస్తూ సమస్యలు, సంక్షేమఫలాలు పొందడ తదితరాలను అడిగి తెలుసుకుంటూ యాత్ర సాగించారు.భా జాభజం త్రీలు,బాణాసంచా మోతలమద్య ఈ యాత్రను సాగించారు. తొలుత ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంకోసం 600హామీలిచ్చి వాటిలో ఎన్నింటిని నెరవేర్చారో చెప్పలేక ప్రజలను మోసం చేసిన గత ప్రభుత్వానికి, ఇచ్చిన మాటకుకట్టుబడి99శాతం హామీలు నెరవేర్చిన జగనన్న ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలందరూ గమనించి రానున్న ఎన్నికల్లో ఓట్లు వేయాలని విక్రమ్‌రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి అమలుచేసిన పథకాల ద్వారా సంక్షేమఫలాలు అందితేనే మళ్ళీ జగన్మోహన్‌రెడ్డిని ఆశీనర్వదించి ఆదరించి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని, అందులో అనంతసాగరం మండలాన్ని 1వస్థానంలో నిలుపుతానని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వహయాంలో ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని రాజధానిపేరుతో 5లక్షల కోట్లు మౌళికవసతులకు అడిగారని, దాంతో ప్రజాసంక్షేమాన్ని విస్మరించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం విద్యను ప్రవేటువరం చేసేందుకు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని విస్మరించింద న్నారు. జగనన్న పాలనలో విద్యాభివృద్ధికి నాడునేడు, విద్యాదీవెన, విద్యాకానుక,అమ్మఒడి తదితర అనేక కార్యక్రమాలు అమలుచేశారన్నారు. మన ప్రభుత్వం అమలులోకి తెచ్చిన వాలెంటరీ వ్యవస్థపై జనసేన, తెలుగుదేశం నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ మిలిటరీ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపికైన "గురుస్థాన్"



**నెల్లూరు,ఫిబ్రవరి14 ప్రభాతవార్త–విద్య** జాతీయస్థాయిలో ఎంతో ఖ్యాతి కలిగిన రాష్ట్రీయ మిలి టరీ స్కూల్స్(ఆర్ఎంఎస్) ప్రవేశ పరీక్షల్లో ఎంపికై నె ల్లూరు నగరానికి చెందిన గురుస్థాన్ కోచింగ్ సెంటర్ విద్యార్థి ఎస్.కె.అజమల్ ఫహీమ్ సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక కోచింగ్ సెంటర్‌లో సీటుసాధించిన విద్యార్థికి బుధవారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ ఎస్.కె.మహమ్మద్ ఖాన్ మాట్లాడుతు దేశవ్యాప్తంగా ఈ రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ కేవలం ఐదు మాత్రమే ఉన్నాయన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు,బెల్గం, షిమ్లాలోని చైల్, రాజస్థాన్‌లోని దోల్పూర్, అజ్మీర్‌లో మాత్రమే ఈ పాఠశాలలు ఉన్నాయన్నారు. వీటిల్లో ఎంపిక కావటం ఎంతో కష్టసాధ్యమన్నారు. ఈ కష్టసాధ్యాన్ని తమ విద్యార్థి సిఈటి–2023 డిసెంబర్‌లో జరిగిన 9వ తరగతి పరీక్ష ఉతీర్ణత స్థాదించటం ద్వారా అర్హత పొందటం జరిగిందాన్నరు. ఇది జిల్లాతోపాటూ రాష్ట్రానికి కూడా గర్వకారణమన్నారు. నవోదయ, సైనిక్, రాష్ట్రీయ మిలిటరీ, రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ ఇలా అన్నీ పోటీ పరీక్షలకు తాము ఉత్తమ శిక్షణ ఇవ్వటం జరుగుతుం దన్నారు. ప్రస్తుతం సీటు సాధించిన విద్యార్థి రానున్న రోజుల్లో కూడా మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌కే. బిబిజాన్ తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటీ పడావోపై అవగాహన ప్రచార రథం ప్రారంభం



నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త బేటీ బచావో బేటీ పడావో బాల్య వివాహాలు నిర్మూలన మానవ అక్రమ రవాణా బాలల మహిళలపై లైంగిక దాడులు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళాజాతచే ప్రత్యక్ష చైతన్య అవగాహన ప్రచార రథంను ఐసీడీఎస్ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్ ఐసీడీఎస్ పీడీ కార్యాలయం వద్ద లాంఛనంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ముఖ్యంగా ఆడపిల్లలను రక్షించండి ఆడ పిల్లలను చదివించండి దీంతో పాటు వివిధ చట్టాలు ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళాజాత బృందం ప్రతి గ్రామం లో తిరిగి బుర్రకథ, నాటికలు తదితర సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష అవగాహన కల్పిస్తారని తద్వారా ప్రజలు చైతన్య వంతులు అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. బుధవారం ప్రారంభమైన చైతన్య అవగాహన రథయాత్ర ప్రతి రోజు మూడు గ్రామాల్లో ప్రజలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివిధ చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సుమారు నెల రోజుల పాటు నెల్లూరు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్, ఏసీడీపీఓలు అనురాధ, లక్ష్మీ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్ సిఎం కావాలి



**సీతారామపురం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** సచివాలయాల ద్వారా ప్రజలకు కావలసిన గ్రామ స్వరాజ్యం అందుతుందని ఉదయగిరి నియోజవకర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మాజీ ఎంపిపి కల్లూరు జనార్ధన్‌రెడ్డి బాలయాపల్లి సర్పంచ్‌కల్లూరు వెంకటరెడ్డి ఆద్వర్యంలో సచివాలయం ను అలాగే పోరుమామిళ్ల కాశయ్య ఆద్వర్యంలో పబ్బులేటి పల్లి సచివాలయంను దుర్గా ప్రసాద్‌యాదవ్ ,అయ్యవారిపల్లి సచివాలయాన్ని సింగారెడ్డిపల్లి రైతుభరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలలో విజయ సంకల్పయాత్రను నిర్వహించారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి గ్రామం పట్టణాలను తలపించేలా అభివృద్ధి జరిగిందని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే పుట్టిన బిడ్డనుండి వృద్దుల వరకు ప్రతి పథకం కొనసాగుతుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికలలో ఫ్యాను గుర్తుపై ఓటు వేసే ఎమ్మెల్యేగా నన్ను, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. నవరత్నాలే కాక అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అన్ని విధాలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదుకున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి, ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పిసి అల్లూరు రాజు, మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి కల్లూరు జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి నెలటూరు అబ్రహాం, వైస్ ఎంపిపి బసిరెడ్డి కృష్ణారెడ్డి , సర్పంచ్‌లు కల్లూరు వెంకటరెడ్డి , దుర్గాప్రసాద్‌యాదవ్, నాయకులు గోరంట్ల తిరిపాలు, అబిబ్బరెడ్డి, గుండ్లపల్లి తిరిపాలు, సుబ్బారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సియం రిలీఫ్‌ఫండ్ చెక్కుల్ని అందజేసిన ఎమ్మెల్యే



కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సియం రిలీఫ్ ఫండ్ చెక్కుల్ని బాధితులకు అందజేశారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో వివిధ వార్డులకు చెందిన ప్రజలకు సియం రిలీఫ్ ఫండ్ చెక్కుల్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధికి జగనన్న ఓ చిరునామా అన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నానన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిగా, తనను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు, మాజీ ఫ్లోర్‌లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ, వైసిపి మహిళా నేత పొనుగోటి అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని సత్కరించిన వాసవీ వనితా లెజండ్స్ మహిళలు



కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కావలి వాసవీ వనితా లెజండ్స్ మహిళలు దుశ్శాలువాలతో, పూలబొకెలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నివాసానికి ఈ మహిళలందరూ వెళ్లారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మిలతో ఎక్కువ సేపు ముచ్చటించారు. మీకు మేము అండగా వుంటామని ఈ మహిళలు తెలిపారు. మహిళలందరికి ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి పసుపు, కుంకుమలు అందజేసి గౌరవించారు. నూతన కమిటీని పరిచయం చేశారు.

## సచివాలయానికి ప్రహరీ నిర్మించాలి

**వలేటివారిపాలెం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త** మండలంలోని చుండి గ్రామ సచివాలయానికి ప్రహరిగోడ నిర్మాంచాల్సి ందిగా గ్రామస్తులు కోరుతున్నారు. చుండి, కాకర్లపాలెం గ్రామాల సౌకర్యార్థం అన్ని హంగులతో సుమారు రూ.40లక్షలు వెచ్చించి ఈ భవనాన్ని నిర్మించారు. 1903లో ఇక్కడ బ్రిటీషువారి హయాంలో పోలీస్ స్టేషన్ భవనం ఉండేది. 2002లో ఈ స్టేషన్‌ను మండల కేంద్రమైన వలేటివారిపాలెంకు తరలించారు. దీంతో ఈ భవనం నిరుపయోగమై శిథిలమైంది. ఈ స్థలంలో సచివాలయంను నిర్మించారు. అయితే అంతా బాగానే ఉంది కానీ, ప్రహరిగోడ లేకపోవడంతో భవనం పాడైపోతుంది. ఆవరణంతా పిచ్చిచెట్లతో ఉండడం మలమూత్రవిసర్జనాలుకు నిలయంగా మారింది. పరిసర కుటుంబాలు పేడదిబ్బలు వేయడం ఆనవాయితీ అయింది. కుక్కలు, పశువులు లోనికి ప్రవేశిస్తున్నాయి. దీంతో భవనప్రాంగణం అంతా దుర్వాసన వెదజల్లుతుంది. వివిధ పనులుపై సచివాలయానికి వచ్చే జనం ముక్కు మూసుకోవాల్సి న పరిస్థితి. ఇక సిబ్బంది పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఈ విషయమై సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ ప్రహరీ గోడలేనందున ఎదురయ్యే ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. నిర్మాణానికి అవసరమైన నిధులు పంచాయతీలో లేవన్నారు. సమస్యను ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి తీసుకొని పరిష్కారానికి కృషిచేస్తామని సర్పంచ్ సతీష్, కార్యదర్శి అనిల్‌కుమార్‌లు తెలిపారు.

## సమ్మెను విజయవంతం చేయండి



**ముత్తుకూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త** పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు పిలుపునిచ్చారు. ఈ నెల 16వ తేదీన జరిగే పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని మండల సిపిఐ కార్యదర్శి తుంగ ఏడుకొండలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను బయటకు నెట్టేసి దాన్ని కార్పొరేట్ చేసేందుకు కార్మికులను ఉద్యోగశ్రమకు కారుచౌక కట్టి పెట్టేందుకు చట్ట చేసింది చేస్తుందని దీన్ని వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వ్యతిరేక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి కృష్ణ మోహన్, కాంగ్రెస్ నాయకులు దాసరి అంకయ్య, జిల్లా రైతు సంఘం సహాకాకార్యదర్శి కృష్ణమోహన్, కాంగ్రెస్ నాయకులు దాసరి అంకయ్య, జిల్లా రైతుసంఘం సహా కార్యదర్శి చెమిడికుంట వెంకటరమణయ్య, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలి



**కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** సిపిఎస్‌ను వెంటనే రద్దు పరిచి ఓపిఎస్‌ను అమలు చేయాలని కావలి ఎపి జెఏసి చైర్మన్ ఎస్. శివకుమార్ డిమాండ్ చేశారు. కావలి ఎంపిడివో కార్యాలయ ప్రాంగణంలో బుధవారం జెఏసి సమావేశం జరిగింది. ఉద్యమ కార్యాచరణకు దిగేందుకు నేతలు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కావలి జెఏసి చైర్మన్ ఎస్. శివకుమార్ మాట్లాడారు. ఈ ప్రభుత్వ పాలన నాలుగున్నరేళ్ళలో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 11వ పిఆర్‌సి ఉద్యోగులను నిరాశకు గురి చేసిందన్నారు. 12వ పిఆర్‌సి జెఏసి నాయకులు ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో కమిటీని నియమించారన్నారు. ఈ కమిటీ కూడా 8 నెలలు కావస్తున్నా కమీషన్ అతిగతి లేకుండాపోయిం దన్నారు. ఈ చర్యలకు ఉద్యోగులు విసిగి వేశారి ఉద్యమ కార్యాచరణకు దిగడం జరిగిందన్నారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగులకు ఐఆర్ 30 శాతం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో వున్న జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవులను వెంటనే విడుదల చేయాలన్నారు. డిఎ బకాయిలు, పిఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. అడిషినల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్‌ను పునరుద్దరించాలన్నారు. ఉద్యోగులందరికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. ఔట్ సోర్సింగ్‌లో పనిచేసే ఉద్యోగులకు రైస్‌కార్డు, ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రావు, ఫ్యాఫ్టో మధు, పంచాయతీరాజ్ కావలి తాలూకా అధ్యక్షులు పి.ఎస్.ఆర్.కె.దీక్షితులు, రెవెన్యూ శాఖ ప్రతినిధి బ్రహ్మయ్య, పెన్షనర్స్ అధ్యక్షులు రమణయ్య, కార్యదర్శి జి.డి.రాజు, మహిళా విభాగం నుండి ప్రమీల, రాణిసుహాసిని, మెర్సీ, సుప్రియ, గ్రామ సచివాలయ ప్రతినిధి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు అభివృద్ధికి ఏడిఎఫ్ ద్వారా సేవలు -ఎమ్మెల్యే





**అనంతసాగరం ,ఫిబ్రవరి14, ప్రభాతవార్త** : అందరిసహకారం, సమిష్టిభాగస్వామ్యంతో ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి చేసేందుకు ఏర్పాటు చేసిన ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరమ్ ద్వారా అభివృద్ధిపనులు, సంక్షేమకార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగిస్తామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అనంతసాగరంలో జెడ్పి చైర్మెన్ ఆనంఅరుణమ్మ, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలు విజయీభవ యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఏడిఎఫ్‌ఔజన్యం, దాతల సహకారంతో ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి పనులు, ప్రభుత్వ భవనసముదాయాలను వారు ప్రారంభించారు. అనంతసాగరంలో 20లక్షలరూపా యలతో నిర్మించిన పశువైద్యభవనంను వారు ప్రారంభించారు. దివంగత మాజీ జెడ్పిటిసి మెంబర్ బుట్టి వెంకటకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు 15లక్షలతో ఏడిఎఫ్ నేతృత్వంలో నిర్మించిన బస్టాండును వారు ప్రారంభించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త పి.రామ్‌దాస్ దాతృత్వంలో 2.5లక్షలతో నిర్మించిన 108 అంబులెన్స్ ఉద్యోగుల వసతిగృహభవనాన్ని ప్రారంభించారు. 35లక్షలతో నిర్మించిన సచివాలయభవనాన్ని, 37.5లక్షలతో నిర్మించిన మేకపాటి గౌతంరెడ్డి జిల్లాపరిషత్ అతిధి గృహాన్ని ప్రారంభించారు.369ఉ. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ అనంతసాగరం పంచాయతీకి ఇప్పటివరకు మనప్రభుత్వం 37.34కోట్ల నిధులను అందజేశారన్నారు. గడపగడపకు కార్యక్రమం ద్వారా 80లక్షలతో అభివృద్ధి పనులు చేశామని, 15లక్షలతో బోర్లు ఏర్పాటు చేశామని, ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 2.35కోట్లు , ఎంపి నిధులు 4లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రెండు దేవాలయాల పునర్నిర్మాణం కోసం 20లక్షలు అందజేశామన్నారు. అనంతరం మండలంలో 367మంది రైతులకు లబ్ది చేకూరిందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికోసం ఏరాష్టఉ చేసిన ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ఇప్పటివరకు 22.5లక్షల నిధులతో అభివృద్ధి పనులు నిర్వహించామన్నారు. పార్టీలకతీతంగా మన ప్రాంతాల్లోని పారిశ్రామికవేత్తలందరిని కలుపుకొని అభివృద్ధిని కొనసాగిస్తామన్నారు.

# ముమ్మరంగా 167బి రహదారి విస్తరణ పనులు



వలేటివారిపాలెం పిభ్రవరి 14, ప్రభాతవార్త మాలకొండ నుంచి సింగరాయకొండ 167బి జాతీయ రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మాలకొండ నుంచి కందుకూరు మీదుగా సింగరాయకొండ వరకు 45.7 కి.మీ దూరములో విస్తరణ పనులును కోసం రూ.310కోట్లు కేటాయించారు. 23శాతం లెస్‌తో విజయవాడకు చెందిన వల్లభనేని కనస్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో పనులు చేస్తున్నారు.

రోడు ్డ ప్రాధాన్యత: మాలకొండ నుంచి సింగరాయకొండ వరకు గల ఈ రోడ్డుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. నెల్లూరు, ప్రకాశం జిల్లాల ఎ ౕ రి ది . ల ో ని లింగసముద్రం, పామూరు, వలేటివారిపాలెం, కందుకూరు, పీసీ పల్లె, పొన్నలూరు సింగరాయకొండ మండలాల ప్రజలకు ఎంతో ఉపయోగకరం. నిత్యం కందుకూరు, ఒంగోలు పట్టణాలకు వివిద పనులపై రాకపోకలు చేస్తుంటారు. రైలు ప్రయాణం చేయాలంటే కందుకూరు నుంచి సింగరాయకొండ రైల్వేస్టేషన్‌కి ఈ రోడ్డునే వెళ్లాల్సి ఉంది. ఇందుకోసం నిత్యం బస్సులు, ఆటోలు, లారీలు, బైక్‌లు తదితర వాహనాలతో ఈ రహదారి రద్దీగా ఉంటుంది. బెంగుళూరు, ప్రొద్దుటూరు, ఒంగోలు, చీరాల, కందుకూరు, ఉదయగిరి, తిరువూరు డిపోలకు చెందిన బస్సులు సుప్రసిద్ద పుణ్యక్షేత్రం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మినరసింహస్వామి దేవాలయం సైతం ఈ రోడ్డులోని ఉండడం గమనార్హం.

ప్రస్తుత రోడ్డు పరిస్థితి: ఇంతటి ప్రాధాన్యత గల ఈ రోడ్డు ఉమ్మడి రాష్ట్రంలో ఆర్ అండ్ బి పరిధిలో ఉండేది. 7 మీటర్లు వెడల్పుతో రాకపోకలకు అసౌకర్యంగా ఉండేది. తరచూ ప్రమాదాలు చోటు చేసుకునేవి. కందుకూరు నుంచి సింగరాయకొండ వరకు గల 15కి.మీ దూరం మరీ దారుణంగా ఉండేది. ఎదురొచ్చే వాహనానికి సైదు ఇవ్వడానికి డ్రైవర్లు నానా యాతన పడుతుంటారు. రాత్రిళ్లు వీరి పరిస్థితి వర్ణనాతీతం. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దశాబ్దాల తరబడి ఈ రోడ్డును 4లైన్లు రహదారిగా విస్తరించక పోవడాన్ని అనేక మంది ఆక్షేపించేవారు. దీనికి తోడు మెయింటినెన్స్ అధ్వానంగా ఉండేది. రోడ్డంతా గుంతలే. కంకరలేచి రాళ్లు బయట పడ్డాయి. దీంతో ప్రజలుకు చాలా ఇబ్బందిగా ఉండేది.

జాతీయరహదారి హోదా – ప్రజల హర ్షం: రాష్ట్రవిభజనానంతరం ఈ రోడ్డుకు 167బి అను నంబరుతో జాతీయరహదారి హోదా కలి ్పంచారు. రెండేళ్ల కిందటే రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఉన్న 7మీటర్లు రోడ్డును 12మీటర్లు వెడల్పు మేర విస్తరించదలచారు. ఇందుకోసం రూ. 310కోట్లు కేటాయించారు. 2018లోనే వలేటివారిపాలెం వ ం ం డ ౕ ల ం ల ో ని చుండి, వీవీపాలెం, బడేవారిపాలెం, చెర్లోపాలెం గ్రామాలలో బైపాస్ రోడ్డుకు అవసరమైన భూసేకరణ ప్రారంభించి 2021లో పూర్తిచేశారు. 2018లో ప్రారంభించి 2021లో పూర్తిచేశారు. విస్తరణకు అవసరమైన 7.27 హెక్టార్ల భూమిని సేకరించారు. ఇందుకోసం మండలంలోని 44మంది రైతులకు సుమారు రూ. 1.9కోట్లు చెల్లించారు. ఆ తరువాత టెండరు ప్రక్రియ ప్రారంభించారు. తొలుత 33శాతం లెస్‌తో ఏడాది క్రితమే ఉత్తరాదికి చెందిన ఓ కాంట్రాక్టర్ చేజిక్కించుకున్నారు. ఆ తరువాత ఆయన తన వల్లకాదని చెతులెత్తేశారు. మరలా జరిగిన రీటెండరు ప్రక్రియలో వల్లభనేని కనస్ట్రక్షన్స్ వారు 23శాతంతో టెండరు చేజిక్కించుకున్నారు. గత నెల రోజులకిందట మాలకొండ నుంచి పనులు ప్రారంభించారు.

ముమ్మరంగా పనులు:లోపించిన పర్యవేక్షణ ప్రస్తుతం మాలకొండ నుంచి చెర్లోపాలెం వరకు రోడ్డుకి ఇరువైపుల రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. దాదాపు రోడ్డు విస్తరణపనుల పూర్తయ్యాయి. కొన్నిచోట్ల ఒక లేయర్ తారుకూడా వేశారు. అయితే నేషనల్ హైవే అధికారుల పర్యవేక్షణ లోపించింది. గుత్తేదారుకి చెందిన వర్కర్లు పనులును ఇష్టారీతిన చేస్తున్నారు. వాటరింగు చేయడంలేదు. దీంతో రోడ్డుపైన ప్రయాణించే వాహనాలు అందులో ప్రయాణించే ప్రయాణికులుపై అధిక స్థాయిలో దుమ్ముకొట్టుకుంది. ద్విచక్రవాహనాలపై ప్రయాణించే అవకాశం లేదు. దుమ్ము పొగలాగా వ్యాపిస్తుంది. విస్తరణకు అవసరమైన ప్రాంతంలో నాసిరకం మట్టి ఉపయోగిస్తున్నారు. కొన్ని చోట్ల పాత తారు రోడ్డును పూర్తిస్థాయిలో తొలగించడంలేదు. నిబందనల మేర పనులు జరగడం లేదన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నాసిరకం గ్రావెల్‌గల ఒక చేనును కొనుగోలు చేశారని, అందులోని మట్టిలో గట్టితనం లేదని పలువురు వివరిస్తున్నారు. ఈ విషయమై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి నాణ్యతా ప్రమాణాలతో కూడిన రోడ్డును నిర్మించాలని పలువురు సూచిస్తున్నారు. పదికాలాలపాటు పదిలంగా

# పెద్దపట్టపుపాలెం ఉన్నతపాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే




ఉలవపాడు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త శాస్త్ర సాంకేతియ రంగాల్లో రాణించే విధంగా విద్యార్థులకు చిన్న తరగతుల నుండి సృజనాత్మక విద్యను అందించాలని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉలవపాడులోని పెద్దపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిధులుగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. 38మంది అనాద పిల్లలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థినిలు తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక

## వైభవంగా సరస్వతీ పూజ



**బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రైన్‌బో స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేయించారు. కరస్పాండెంట్ చిట్టిబాబు నేతృత్వంలోపూజా కార్యక్రమాలు నిర్వహించగా అర్చకులు సరస్వతీదేవి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యసం చేయించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉపాధ్యాయులకు, విద్యార్ధులకు ప్రసాదాలు అందజేశారు.

## బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మృతి



**బిట్రగుంట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** బోగోలు మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బొద్దులూరు జనార్ధన్‌రావు (65) బుధవారం మృతి చెందారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన స్వగ్రామమైన అక్కరాజువారికండ్రికలో మృతదేహాన్ని బిజెపి రాష్ట్ర నేతలు సురేష్‌రెడ్డి, భరత్‌కుమార్ యాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సి.వి.సి.సత్యం, కావలి పట్టణ అధ్యక్షులు కె.బ్రహ్మానందం, మండల పార్టీ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసయాదవ్, పార్టీ నేతలు గుర్రం వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటేశ్వర్లు, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్.సురేష్‌బాబులు సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండలంలో సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణ గల నేతగా అంచలంచెలుగా ఎదిగిన నాయకుడిని కోల్పోవడం మండలానికి తీరని లోటు అన్నారు.

## విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రానికి భూమి పూజ



**బిట్రగుంట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన దిగువ భాగాన బుధవారం విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రానికి భూమి పూజ చేశారు. ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాల సమయాలలో విచ్చేసే విశ్వబ్రాహ్మణులకు అన్నదానం చేసేందుకు ఇక్కడ ఏర్పాట్లు చేస్తుంటారు. ఇక్కడ ఈ ప్రాంతంలో నూతన భవన నిర్మాణానికి కావలి పట్టణ, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన భవనాన్ని నిర్మించనున్నారు.విశ్వబ్రాహ్మణ కావలి పట్టణ అధ్యక్షులు పుత్తూరు సుధాచారి, ప్రధాన కార్యదర్శి తల్లం నరేంద్రాచారి, కోశాధికారి అన్నవరపు శ్రీనివాసాచారిలతో పాటు నియోజకవర్గంలోని పలువురు విశ్వబ్రాహ్మణ సంఘాలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

## కావలికి తరలివెళ్లిన సుధాకరన్న అభిమానులు

**బిట్రగుంట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** కావలి పట్టణంలో బుధవారం పసుపులేటి సుధాకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న కదిలింది కావలి బహిరంగ సభకు పసుపులేటి సుధాకర్‌రావు అభిమానులు ఆటోలలో తరలివెళ్లారు. కావలిలో జరిగే బహిరంగ సభలో సుధాకర్‌రావు తన రాజకీయ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేస్తున్న తరుణంలో ఆయనకు మద్దతుగా అభిమానులు తరలివెళ్లారు.

## వృద్ధులకు నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ




**కావలి రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో బుధవారం కావలి పట్టణానికి చెందిన ఒట్టూరు చిత్రకల్పన వారి కుమారుడు ఒట్టూరు సుచిర్ జ్ఞాపకార్ధంగా నిరుపేద వృద్ధులకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు యం.అజిత్‌బాబు మాట్లాడుతూ ఒట్టూరు చిత్రకల్పన గత కొన్ని నెలలుగా సంయుక్త సేవా సంస్థ సభ్యులుగా చేరి పేదలకు సేవలందిస్తున్నారన్నారు. నేడు వారి కుమారుడు ఒట్టూరు సుచిర్ మొదటి వర్ధంతి సందర్భంగా నిరుపేద వృద్ధులకు నిత్యావసర వస్తువులు అందజేయడం సంతోషంగా వుందన్నారు. సుచిర్ పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్ధిస్తున్నామని తెలిపారు. అనంతరం చిత్రకల్పనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, సభ్యులు పాల్గొన్నారు.

## డిబిఎస్ కళాశాలలో రక్తదాన శిబిరం



కావలి రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త కావలి మద్దూరుపాడులోని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో 16వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం కళాశాల సెక్రటరీ డాక్టర్ దామిశెట్టి బాలసురేష్‌బాబు, కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దామిశెట్టి బాలసురేష్‌బాబు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. కళాశాల స్థాపించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నామన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 50 మంది కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మాట్లాడుతూ నేటి కాలంలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మనిషికి అత్యవసరంగా అవసరమయ్యేది రక్తమేనని కావున రక్తదానం ఎదుటి వ్యక్తి ప్రాణాలు నిలుపుతుందన్నారు.రక్తదానం చేయడం ప్రతి విద్యార్థి సేవాధర్మంగా భావించాలని కోరారు. కళాశాల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గొప్ప సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ రక్తదానం మనిషి జీవితాన్ని కాపాడుతుందని ప్రతి విద్యార్థి సమాజ సేవ దృక్పదం కలిగి వుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి జి.రమేష్‌బాబు, అన్ని విభాగాలధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



**జలదంకి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగ ఈనెల 16న దేశవ్యాప్తంగ నిర్వహించ తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఏపి రైతుసంఘం, కార్మికసంఘాలు పిలుపునిచ్చాయి. బుధవారం ఆసంఘాల నేత లు విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి ఈమేరకు పిలుపునిచ్చారు. స్తానిక సరే చెంచురెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో ఎపి వ్యవసాయ కార్మికసంఘ జిల్లా నేత డమ్ము దర్గాబాబు, ఎపి రైతుసంఘ జిల్లా కమిటి సభ్యులు తాళ్ళూరు మాల్యాద్రి పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోది హయాంలో ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగ ప్రవేటుపరం చేశారని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను తీసుకువచ్చారని దుయ్యబట్టారు. దీనివల్ల కార్మికులు కట్టు బానిసలుగ మిగిలారని అన్నారు. స్వామినాదన్ సిఫారసుల అమలు చేయాలనిడిమాండ్‌చేశారు. ఆహార భద్రత బిల్లును అమలుచేసి, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ విద్యుత్ మీటర్ల బిగింపు ప్రక్రియను వెంటనే నిలుపుదల చే యాలని నినదించారు. ఉపాదిహామీ పదకాన్ని నిర్వీర్యంచేసే కుట్ర జరుగుతుందని అన్నారు. వీటన్నింటిని వ్యతిరేకిస్తు తలపెట్టిన దేశవ్యాప్త బంద్ లో మండలంలోని అన్నివర్గాలవారు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈసమావేశంలో రైతుసంఘ జిల్లా ఉపాధ్యక్షులు రావి మాల్యాద్రి. వ్యవసాయ కార్మికసంఘ మండల కార్యదర్శి అంతోనిబాబులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ లబ్దిదారులకు ఎంతో ఉపయోగకరం



గంగవరం(కోవూరు), ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని ప్రధాన సచివాలయాల్లో ప్రస్తుతం జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ లబ్దిదారులకు కూడా ఎంతో ఉపయోగకరమని డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు లబ్దిదారులు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి జయరాజ్, పంచాయతీ కార్యదర్శి కరుణ, తదితరులు ఉన్నారు.

## రాధన్నను సత్కరించిన మల్లికార్జున్ దంపతులు



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** జిల్లాలో ప్రసిద్ధి చెందిన జొన్నవాడ కామాక్షితాయి పాలక మండలి ధర్మకర్తగా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గాజుల సుజనిని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇటీవల ఎంపిక చేయడం విధితమే. ఈ మేరకు బుధవారం వైసీపీ మండల సేవాదళ్ అధ్యక్షుడు గాజుల మల్లికార్జున్, సుజని దంపతులు కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డిని కలిసి శాలువా, బొకేతో సత్కరించారు.

## ఏపీ ఎన్జీవోల ఉద్యమ కార్యాచరణలో నల్లబ్యాడ్జీలతో నిరసన



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** ఏపీ ఎన్జీవోల ఉద్య కార్యాచరణలో భాగంగా బుధవారం కోవూరు తలూ కా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్‌కుమార్, కోటేష్‌ల ఆధ్వర్యంలో ఎన్జీవోలంతా నల్లబ్యాడ్జీలు ధరించి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 48 నెలలు కావస్తున్నా ఇంతవరకు జీపీఎఫ్, ఏపీజీఎల్‌ఏ కానీ , మెడికల్ రీయంబర్స్‌మెంట్ కానీ ఉద్యోగులకు నేటికీ అందలేదనానరు. పీఆర్‌సీ కమిషన్ వేసినా ఇంతవరకు ఐఆర్ అనేది లేదన్నారు. దీంతో ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూన్నరన్నారు. పీఆర్‌సీ బకాయిలు కూడా రాలేదని, మెడికల్ బిల్లులు, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌లు గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అనంతరం ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ట్రెజరీ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్, ఎన్జీవో నేతలు వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, సుబ్రహ్మణ్యం, తదితరులు ఉన్నారు.

## పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయం ప్రారంభం నేడు



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** కోవూరులో నూతనంగా నిర్మించిన పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ గ్రంథాలయాన్ని కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని తన తండ్రి పచ్చిపాల శంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం రూ. 5 లక్షలను గ్రంథాలయ అభివృద్ధికి అందజేశారు. మొ త్తం 45 లక్షల వ్యయంతో రూపు దిద్దుకున్న ఈ శాఖ గ్రంథాలయాన్ని గురువారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ డి. శారద కూడా పాల్గొంటారని గ్రంథాలయ అధికారులు తెలిపారు.

## రెడ్‌క్రాస్‌లో పర్వతరెడ్డి రానా జన్మదిన వేడుక



**నెల్లూరు ఫిబ్రవరి 14, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మద్రాసుబస్టాండు సమీపంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లాశాఖలో, బుధవారం ఎమ్మెల్సీ, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తనయుడు పర్వతరెడ్డి రానా ప్రమోద్‌రెడ్డి జన్మదినాన్ని స్పాస్టిక్ సెంటర్లో జరుపుకున్నాడు. ఈ సందర్భంగా ప్రమోద్‌రెడ్డి మాట్లాడుతూ తన పుట్టినరోజుని స్పాస్టిక్ సెంటర్లో చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నాడు. ఈ సెంటర్‌కి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నాడు. ఇక్కడ పిల్లలు త్వరగా కోలుకుని, మామూలు పిల్లలులాగా పాఠశాలల్లో చదువుకునేలా సిబ్బంది సహకరించాలని కోరాడు. మానసిక వికలాంగ చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి పి ప్రవీణ, ఐఆర్‌సిఎస్‌ఎంసి సభ్యుడు దాసరి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి మస్తానయ్య, స్పాస్టిక్ సెంటర్ కొకన్వీనర్ ఎన్ బలరామయ్యనాయుడు, ప్రిన్సిపల్ పి గురునాధరావు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బంది పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన విజయరాణి



**ఉదయగిరి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని సబ్ ట్రెజరరీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బండారు వెంకటేశ్వర్లుని ఆయన పుట్టినరోజు సందర్భంగా సబ్‌రిజిస్ట్రార్ డి.విజయరాణి కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి వివిధ ప్రాంతాలలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో విధులు నిర్వహించానని, కానీ ఏనాడు తన పై అధికారుల ద్వారా ఇంత ఆత్మీయత పొందలేదని, చిరు ఉద్యోగినైన నన్ను గుర్తుపెట్టుకుని తన పుట్టినరోజు వేడుకలను సిబ్బంది సమక్షంలో జరిపించిన మేడం విజయరాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌రిజిస్ట్రార్ విజయరాణితోపాటు శ్రీలక్ష్మి, చైతన్య, రఘు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరంకుశ పాలనను తలపిస్తున్న వైసిపి పాలన



**బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** ఒక్కసారి అవకాశంతో ముఖ్యమంత్రి అయిన జగన్‌మోహన్‌రెడ్డి 4 సంవత్సరాలా 10 నెలలో నిరంకుశ పాలన సాగించారని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 13 వ వార్డులో ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు వైసిపి నాయకులు దోచుకోవడం, దాచుకోవం తప్ప అభివృద్ధి చేయడం తెలియదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే అక్రమంగా దోచుకున్న వైసిపి నాయకులందరిపైన విచారణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో దోమల బెడద ఎక్కువగా ఉందని కనీసం ఫాగింగ్ కూడా చేయలేదని విమర్శించారు. వైసిపి పాలనలో నాయకులు గ్రావెల్, ఇసుక, మట్టి అన్ని దోచుకోన్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకకు పోయిందని అన్నారు. తెలుగుదేశం హయాంలో 13 వవార్డు చుట్టు 14 బోర్లు వేయడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బుచ్చిరెడ్డిపాళెంను ఆదర్శ మున్సిపాల్టీ చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో సోము రామచంద్రారెడ్డి, సోము అనిత, మోపూరు ఎల్లారెడ్డి పార్టీలో చేరిగా వారిని కండువాకప్పి సాదరంగాపార్టీలోకి ఆహ్వానించా రు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతువిభాగం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, జిల్లా బిసినాయకులు బత్తల హరికృష్ణా, నెల్లూరు దయాకర్‌రెడ్డి, నెల్లూరు ద్వారకనాద్‌రెడ్డి, నెల్లూరు పూర్ణిమారెడ్డి, జూగుంట పురుషోత్తమ్, తాళ్ల నరసింహస్వామి ,కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, ఖాదర్‌బాషా, నియోజకవర్గ క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు ఉసురుపాటి ప్రసాద్, వల్లూరు శ్రీనివాసులు, రాజేష్, శంకర్ మహిళా నాయకురాలు మంజుల తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పజెప్పిన కావలి జిఆర్‌పి పోలీసులు



**కావలి రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌లో పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు నుండి ఈ నెల 13వ తేది రాత్రి అలిగి రైలులో వెళ్తున్న 14 సంవత్సరాల రాయవరపు నాగరాజును కావలి రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలుడుని విచారించి రైల్వే పోలీసులు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి తెలియజేశారు. బాలుడు హాస్టల్‌లో వుండలేక, చదువుకోవడం ఇష్టం లేక పారిపోయి వచ్చినట్లు బాలుడు తెలియజేశాడు. ఉన్నతాధికారుల సూచనల మేరకు నాగరాజు తల్లిదండ్రులను బుధవారం కావలి రైల్వే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారికి అప్పగించారు.

## పంట నమోదు వివరాలు పరిశీలన



**కొడవలూరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని బసవాయపాలెం, తలమంచి గ్రామాలలో పంట నమోదు సూపర్ చెక్ రికార్డ్స్‌ను ఎడిఎ డి. సుజాత బుధవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ తప్పని సరిగా పంట నమోదు మరియు ఇకెవైసి చేయించుకోవాలనీ కోరారు. ఈ జాబితా ప్రకారమే పంట నష్టం, పంట భీమా, ధాన్యంకొనుగోలు తదితర ప్రభుత్వ పథకాలు ఆధారపడి ఉంటాయనీ తెలిపారు. ఇందులో భాగంగా బసవాయపాలెంగ్రామంలో జీవన ఎరువుల ప్రదర్శన క్షేత్రంను పరిశీలించి, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎ.ఒ. సిహెచ్.ఎస్. లక్ష్మి, విఎఎ ప్రసాదు, లికిత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన పోరాటంలో బిజెపి విజయం



వింజమూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త : వింజమూరు పంచాయతీ పరిధిలోని రేగడ భూముల రైతుల పక్షాన పోరాటం చేసిన బిజెపి విజయం సాధించిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని పులిచర్ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వింజమూరు పంచాయతీ పరిధిలో 300మంది రైతులకు చెందిన రేగడ భూములకు దారి సౌకర్యం లేకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న వారితో చేసిన పోరాటంలో ప్రభుత్వం రైతులకు అనుకూలంగా స్పందించింది. సర్వే నెంబర్ 131, 132 భూములను తాటిచెట్ల నాగూర్, వారి బంధువులకు గతంలో ప్రభుత్వం అసైన్డ్ భూములను వ్యవసాయం నిమిత్తం మంజూరు చేయగా కాలక్రమేణా ఆ భూములకు మరికొంత భూమిని కబ్జాచేసి లేఅవుట్లు వేసి అమాయకులకు అమ్మికోట్లు గడించారన్నారు. వారికి పైభాగంలో ఉన్న భూములకు దారి ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేయడంతో వింజమూరు బిజెపి, విహెచ్‌పి అనుబంధ సంఘాలు రైతులతో కలసి పెద్ద ఎత్తున తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారన్నారు. జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించాలని పదే పదే కోరడంతో ఒకదశలో కేంద్ర పర్యాటక శాఖామంత్రి కిషన్‌రెడ్డికి విన్నవించడంతో ఆయన స్పందించి కలెక్టర్‌ను ఆదేశించడంతో వారు 131 ,132 సర్వేనెంబర్ల పట్టాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చిందన్నారు. ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులు ఈభూమిని స్వాధీనపరచుకొని పేదలకు అందించాలని వారు కోరారు. మండలంలో గూండాయిజం చేస్తే తగ్గేదేలేదన్నారు. అయోధ్యరాముని స్థలం విషయంలో ఆనాడు నాటకమాడిన కాంగ్రెస్‌పార్టీ దేశంలో తుడిచిపెట్టుకుపోయిందని నేడు సీతారాములగుడికి కు చెందిన పొలం విషయంలో తాటిచెట్ల వారిపై విజయం సాధించామన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ కదిరి రంగారావ్, జిల్లా విహెచ్‌పి అధ్యక్షుడు ఎం.వి.శేషారెడ్డి, కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మండల బిజెపి అధ్యక్షుడు దేగా మధు, వింజమూరు ప్రఖండ కార్యదర్శి పొన్నూరు ప్రకాష్ ,సంపర్క ప్రముఖ్ ఆర్.వి.కృష్ణారెడ్డి, మెంటా రమేష్, వెంగయ్య, పోలిశెట్టి సత్యనారాయణ, జిల్లేల శ్రీనివాసులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కావ్య కృష్ణారెడ్డిని గెలిపించే బాధ్యత తాను తీసుకుంటా !



**కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డిని రానున్న ఎన్నికలలో గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని, కావలిలో టిడిపి జెండా ఎగరవేసి కానుకగా ఇస్తానని టిడిపి మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హామీ ఇచ్చారు. బుధవారం మంగళగిరిలోని టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడుని కావ్య కృష్ణారెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడులు కలిశారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నేతలిద్దరితో మాట్లాడారు. నూతనంగా కావలి ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టిన కావ్య కృష్ణారెడ్డిని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. నూతనోత్సాహంతో ముందుకు వెళ్లాలని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా కావలి మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని తెలిపారు. కావ్య కృష్ణారెడ్డి గెలుపు బాధ్యత తన భుజస్కందాలపై వేసుకుని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తానని చంద్రబాబుకు హామీ ఇచ్చారు. అందరు కలిసికట్టుగా పనిచేసి కావలిలో తెలుగుదేశం జెండాను ఎగురవేయాలని చంద్రబాబు వారిని కోరారు. వారి వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శులు పమిడి రవికుమార్‌చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కావ్య కృష్ణారెడ్డి, మాలేపాటి కలయికతో అనుమానపు తెరలు తొలగినట్లేనన్న ప్రచారం కావలి నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. చంద్రబాబును దుశ్శాలువతో, పూలబొకేతో కావ్య కృష్ణారెడ్డి ఘనంగా సత్కరించారు.

## ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో పశువులు, కోళ్ల వ్యాధులకు సంబంధించి నిర్ధారణ చేసే ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని , వాటి సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు అన్నారు. జిల్లాలోని పొదలకూరు మండలంలో ఇటీవల ఎక్కువ సంఖ్యలో కోళ్లు చనిపోయిన నేపథ్యంలో బుధవారం కోవూరులోని గుమ్మడిబట్ల, తదితర ప్రాంతాల్లో పెరటికోళ్ల పెంపకం చేస్తున్న కోళ్ల పెంపకందారులతో ప్రత్యేకంగా ఆయన చర్చించారు. ప్రస్తుతం ఈ సీజన్‌లో కోళ్లకు కొక్కెర తెగులు సోకే అవకాశం ఉందని, ఇప్పటికే దీనికి సంబంధించి కోళ్లకు వ్యాక్సినేషన్ కూడా చేయించడం జరిగిందన్నారు. పొదలకూరుకు సంబంధించి మృతిచెందిన కోళ్లకు సంబంధించిన వివరాలను ప్రయోగశాలలకు పంపడం జరిగిందన్నారు. అక్కడి నుంచి నివేదిక వచ్చిన తర్వాత చేపట్టవలసిన ప్రక్రియపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన కోళ్ల పెంపకందారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య, ప్రయోగశాలల అసిస్టెంట్ డైరెక్టర్ చైతన్య కిషోర్, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమౌర్య, వీఏఎస్ సజ్జాద్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

### - 1.50 లక్షల మేర ఆస్తి నష్టం



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో ఉన్న శవల శ్రీరాములు అనే వ్యాపారి ఇంట్లో ఇన్వర్టర్ బ్యాటరీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలిపోయింది. ఫలితంగా ఇంట్లో ఉన్న టీవీ , ఫ్రిజ్, తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. హుటాహుటిన శవల శ్రీరాములు దంపతులు ఇంటి బయటకు వచ్చేశారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఫైరింజన్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటు వ్యాప్తి చెందకుండా ఆపివేశారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 1.50 లక్షల మేర ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఎఫ్ డి. హరిబాబు, కె. నారాయణ, హుమయున్ ఖాన్, సిబ్బంది పి. రాజేంద్ర, డి. మల్లికార్జున, ఏ. శివయ్య, తదితరులు ఉన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన వారు ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చు



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గానికి సంబంధించి తుది ఓటర్ల జాబితాను ఇటీవలే అధికారికంగా ప్రకటించడం జరిగిందని, ఈ జాబితాలో ఏమైనా మార్పులు ఉంటే వాటిని పక్కాగా సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు ఓటు నమోదు చేసుకోకపోతే ప్రస్తుతం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన తహసీల్దార్లు సంబంధిత మండలాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్‌లను ఒకసారి పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు. ప్రస్తుతం ఓటర్ల నమోదుకు 254 దరఖాస్తులు, ఫారం-7 కింద 725 దరఖాస్తులు, ఫారం-8లో వేరే ప్రాంతానికి మార్పుదలకు 276 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## పాడి రైతులు పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** జిల్లాలో ఉన్న పాడి రైతులు పశు సంవర్ధక శాఖ అందిస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం ఆయన పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా జగనన్న పశు ఆరోగ్య సురక్ష కార్డులను జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పెయ్యదూడల ఉతనపత్తి పథకాన్ని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పశు ఆరోగ్య సురక్ష కార్డులో రైతు పేరు, పశువుకు సంబంధించిన పూర్తి వివరాలు పొందు పరచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పశు గ్రాస విత్తనాలను 70 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, ప్రయోగశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చైతన్య కిషోర్, వీఏఎస్ సజ్జాద్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## ఉదయగిరిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మేకపాటి



**ఉదయగిరి,ఫిబ్రవరి14,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని పలు ప్రాంతాల్లో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు మహిళలు పెద్దఎత్తున పాల్గొని హారతులు,పూలతో స్వాగతం పలికారు.పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తమకు తాగునీరు అందించాలని ప్రజలు కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించి మెట్టప్రాంతమైన ఉదయగిరికి శాశ్వత తాగునీరు ఏర్పాటు చేస్తామని అందుకు తగ్గ విధివిధానాలు ఖరారు చేశామని తెలిపారు.అనంతరం స్థానిక దర్గాలో ముస్లిం మతపెద్దలతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరంకొన్ని మందిరాలను సందర్శించి పూజలు నిర్వహించారు.మెట్టప్రాంతమైన ఉదయగిరిని అభివృద్ధి చేసే క్రమంలో ఎలాంటి సమస్యలనైనా అధిగమిస్తామని ఉదయగిరి మేకపాటి కుటుంబానికి పెట్టని కోట అని ఆయన తెలిపారు.అంతేకాకుండా జడ్పీటిసి మోడి రామాంజనేయుల ద్వారా ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌కు దగ్గరగా ఉన్న అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో వైయస్సార్‌సీపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి వైసీపీ మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి,జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్,షర్ఫుద్దీన్,ఉప్పుటూరి హరి,ఎస్‌కె ఎస్‌దాని,మోడి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు తధ్యం

### చంచల్‌బాబు యాదవ్



ఉదయగిరి,ఫిబ్రవరి14,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని చంచల్‌బాబు యాదవ్ గెస్ట్‌హౌస్‌లో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జడ్పి చైర్మన్ పొన్నెబోయిన చంచల్‌బాబు యాదవ్ విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతంపాడే రోజులు దగ్గరలో ఉన్నాయని త్వరలోనే వైసీపీ పార్టీ ఖాళీ కాబోతుందని జిల్లాలో 10స్థానాలు తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని చెప్పారు.వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువులు,కరెంట్ చార్జీలు,ఆర్టీసీ చార్జీలు,మద్యం ధరలు,విపరీతంగా పెరిగి అవి కట్టలేక ప్రజలు విసిగి వేసారిపోయారని ఆయన అన్నారు.రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం ఉందని కానీ ఇప్పుడు మరళా హైదరాబాద్‌ను రాజధానిగా ఉండాలని వై.వి. సుబ్బారెడ్డి చెప్పడం హాస్యాస్పందంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు బయన్న యాదవ్,టిఎన్‌టి యూసీ మండల అధ్యక్షులు మాబాషా,సురేష్,రాజా,బాలఅంకయ్య,మస్తాన్,రామ్మోహన్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైసెకిళ్ళు వెంటనే రిలీజ్ చేయాలి



**నెల్లూరు ఫిబ్రవరి 14, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ హయాంలో వికలాంగులకు అందించిన బ్యాటరీ ట్రైసెకిళ్ళని అధికారులు సీజ్ చేశారని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆవేదన వ్యక్తంచేశాడు. బుధవారం నగరంలోని 16వ డివిజన్లో నారాయణ బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డివిజనల్లోని కొంతమంది దివ్యాంగులు బ్యాటరీ ట్రైసైకిళ్ళను కోరారన్నాడు. వారి బాధను అర్థం చేసుకున్న నారాయణ తన సొంత నిధులు రూ.25లక్షలు వెచ్చించి బ్యాటరీ ట్రైసైకిళ్లను వారికందించాడు. గతంలో సీజ్‌చేసిన ట్రైసైకిళ్ళను వెంటనే వాటిని విడుదలచేసి అందించాలని పొంగూరు డిమాండ్ చేశారు. నగరాన్ని చండీగడ్‌లాంటి అందమైన నగరంగా తీర్చిదిద్దుతానన్నాడు. నగరంలో ఇంకా కొన్నిపనులు మిగిలి ఉన్నాయని, వాటిని టీడీపీ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని ఆయన హామీఇచ్చాడు. అసలు ఎన్నికల కోడ్ ఇంకా రాలేదని, నా సొంత నిధులతో ఇచ్చిన ట్రైసైకిళ్ళను కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. అధికారులు తమవిధులను సక్రమంగా నిర్వర్తించాలని, మీపై నాయకులు ఎదో చెప్పారని చేయడం చాలా తప్పని ఆయన హెచ్చరించాడు. అక్రమంగా మద్యం తరలిస్తుంటే సీజ్ చేయండి తప్పులేదు, నిరుపేదలకి ట్రైసైకిళ్ళను సీజ్ చేయడం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించాడు. వాటిని రిలీజ్ చేయని పక్షంలో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెపుతారన్నాడు. 28 డివిజన్లోని వికలాంగులందరికి ట్రైసైకిళ్ళు అందిస్తానని ఆయన హామీఇచ్చాడు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తాళ్లపాక అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం



నెల్లూరు ఫిబ్రవరి 14, ప్రభాతవార్త-వైద్యం నగర ప్రజలకు సమస్యలను తీర్చడమే నా లక్ష్యమని, ఆదిశగా పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. బుధవారం నగరంలోని 48వ డివిజనులో బాబుష్యూరిటీ- భవిష్యతు గ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌తోపాటు, అక్కడక్కడ మిగిలిపోయిన పనులను కూడా పూర్తిచేస్తానని ఆయన హామీఇచ్చాడు. కొన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు సక్రమంగా వెలగడంలేదని, పలువురు నాదృష్టికి తీసుకొచ్చారని తెలిపాడు. దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఎల్‌ఈడీ లైట్లను ఏర్పాటుచేయడం జరిగిందన్నాడు. అది కూడా ఆటోమెటిక్ లైట్లను పెట్టించామన్నాడు. విద్యుత్ సిబ్బందితో పనిలేకుండా తెల్లవారగానే అవే ఆటోమెటిక్‌గా ఆగిపోతాయని, చీకటి పడగానే అవే వెలుగే విధంగా నాణ్యమైన ఎల్‌ఈడీ లైట్లను ఏర్పాటుచేశామన్నాడు. ఈ ప్రభుత్వం వచ్చాక వాటిని పూర్తిగా నాశనం చేసిందని విమర్శించాడు. అలాగే కుక్కలగుంటలోని మహాలక్ష్మమ్మగుడి వద్ద సుమారు 300మంది పైచిలుకు వైసీపీలోని నేతలు నారాయణ సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ నారాయణ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించాడు. అనంతరం అక్కడ నుంచి బోడిగాడితోటలో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఆయన దుస్తులను పంపిణీచేశాడు. ఈ కార్యక్రమాల్లో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ఉలవపాడులో డిగ్రీ కళాశాలలో వసంతపంచమి వేడుకలు



**ఉలవపాడు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త** ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నాడు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి అధ్యక్షతన శ్రీపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల అవరణలో రికార్డు అసిస్టెంట్ ఎర్రజొన్న సుబ్బారావు నెలకొల్పిన సరస్వతిదేవి విగ్రహంకు విద్యార్థినీ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కుల,మతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ చదువులతల్లి సరస్వతిదేవిని పూజించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకు బిసిలంటే ఇంత చులకనా !



**కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** బిసిలంటే రాజకీయ పార్టీలకు ఇంత చులకనా, రానున్న ఎన్నికలలో బిసిల సత్తా చాటేందుకే కావలి నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నానని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్ తెలిపారు. కావలి పట్టణ ఉదయగిరి రోడ్డులోని మున్సిపల్ స్టేడియంలో బుధవారం సాయంత్రం భారీ బహిరంగ సభను నిర్వహించారు. వేలాది ఆటోలు, బస్సులలో జనం పసుపులేటి బహిరంగ సభకు తరలివచ్చారు. దాదాపు 20 వేల మంది ప్రజలు ఈ సభలో పాల్గొన్నారు. అశేష జనవాహిని ఉద్దేశించి పసుపులేటి తనదైన శైలిలో మాట్లాడారు. తాను చేస్తున్న సేవల్ని గమనించిన ప్రధాన పార్టీలు పలుమార్లు టికెట్ ఇస్తామని పిలిపించుకుని హామీలు ఇచ్చారని పసుపులేటి తెలిపారు. తీరా టికెట్ ఇచ్చేది లేదని ఈ ప్రధాన పార్టీలు చెప్పాయన్నారు. తాను బిసిలో పుట్టడం తప్పా, అందుకనే టికెట్ ఇవ్వలేదని ఆయన రాజకీయ పార్టీలపై విమర్శనాస్త్రాల్ని సంధించారు. డబ్బులు ఎగగొట్టి లేదని, లిక్కర్ మాఫియా, గ్రావెల్ మాఫియా, అవినీతి దోపిడీలు చేయలేదని తనకు టికెట్ నిరాకరించారని పసుపులేటి తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. కావలి నియోజకవర్గంలోని ఓ కుగ్రామంలో జన్మించానన్నారు. రాజకీయాల ద్వారా ఎక్కువ సేవ చేయవచ్చున్న భావనతో 2019 సంవత్సరంలో రాజకీయ ఆరంగ్రేటం చేశానన్నారు. ‘ఆనాడు గెలిస్తే న్యాయం చేస్తా...ఓడితే సహాయం చేస్తా’ అన్న నినాదంతో రాజకీయంలోకి రావడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేశానన్నారు. బిట్రగుంటలో రైల్వే అభివృద్ధి కోసం బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ అభివృద్ధికి సంబంధించి అందరితో మాట్లాడి పురోగాభివృద్ధికి పాటుపడటం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో పోటీ చేసి ప్రజలకు సేవ చేద్దామని భావించాలనుకుంటే ప్రధాన పార్టీలు తనకు టికెట్ ఇవ్వకుండా నిరాకరించాయన్నారు. దీంతో బిసి సత్తా చాటేందుకు ‘కావలి కదిలింది...పసుపులేటి సుధాకరన్న’ పేరుతో నేడు భారీ బహిరంగ సభను నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని కులాలలో పేదలు వున్నారన్నారు. బిసిలకు రాజ్యాధికారం ఇవ్వడం లేదన్నారు. ఒకే సామాజిక వర్గానికే పట్టంకడుతున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు 90 శాతం మంది వున్నారన్నారు. వీరంతా వెనుకబడిన వారేనన్నారు. వీరి అభ్యున్నతి కోసం పాటుపడేందుకే ఈ ఎన్నికలలో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి బిసిల సత్తా చాటిచెబుదామని నిర్ణయించుకున్నానన్నారు. కావలి నియోజకవర్గంలో ఒక కులానికి చెందిన వ్యక్తులే అరాచకాలు సృష్టిస్తున్నారన్నారు. బిసిలు, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. వారికే ఈ ప్రధాన పార్టీలు ఇస్తున్నామని చెబుతున్నాయన్నారు. అందుకనే ఈ పార్టీలకు అడ్రస్సు లేకుండా చేద్దామన్నారు. బానిస సంకెళ్ళను తెంచుకుందామన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి బిసి సత్తా ఏమిటో ఈ పార్టీలకు తెలియజేయాలన్నారు. 140 బిసి కులాలు వున్నాయన్నారు. బిసిలకు కుక్క బిస్కెట్లు మాదిరిగా ఒకటో, రెండో సీట్లు ఇస్తున్నారన్నారు. రాష్టంలో బిసి సత్తా చాటేందుకు, ఆత్మగౌరవం కాపాడుకునేందుకు ఈ ఎన్నికలలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నానన్నారు. ఒక్క పిలుపుతోనే వేలాది మంది ప్రజలు తరలిరావడం తనకెంతో ఆనందంగా వుందన్నారు. పసుపులేటిని గజమాలలతో, దుశ్శాలువాలతో, పూలబొకెలతో ఘనంగా సత్కరించారు. ఈ సభలో పలువురు బిసి నేతలు రెడ్డి సామాజిక వర్గంపై విమర్శలు గుప్పించారు. ఈ సభకు తీర ప్రాంత గ్రామాల నుంచి ఆటోలలో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. పసుపులేటి బహిరంగ సభకు కావలిలో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది.

## సర్వసిద్ధి మాతంగి దేవీ అలంకారంలో అమ్మవారు



**వింజమూరు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త :** వింజమూరులోని అయ్యప్పస్వామి ఆలయంలో శ్యామలాదేవి నవరాత్రులను పురస్కరించుకొని 5వ రోజు సర్వకళా విద్యారూపిణి , సర్వసిద్ధి మాతంగి దేవి అలంకారంలో శ్యామలాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. చిలకపచ్చరంగుతో రత్నసింహాసనంపై అమ్మవారు కూర్చొని ఎర్రని వస్త్రాలు, ఆభరణాలు ధరించి శంఖంతో చేసిన చెవిపోగులను ధరించి ఖడ్గ శంఖపత్రాలను పట్టుకొని ఎర్రటి కళ్ళతో వీణవాయిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. సకల సిద్ధులను ప్రసాధించే తల్లిగా సర్వసిద్ధి మాతంగి రూపంలో అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. ఆలయ ప్రధానార్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మాతంగి ముని మన్మదేవుడిచే పూజింపబడుతుందన్నారు. 5రూపాల్లో 8శక్తులతోపాటు మాతంగి సర్వవశంకరీగా , సర్వ విద్యాస్వరూపిణిగా , సర్వ సిద్ధిదాయనిగా మహాకవి కాళిదాసు శ్యామలాదండకంలో అమ్మవారిని వర్ణించారన్నారు. అమ్మవారు కవిత్వం, సాహిత్యం, కళానృత్యం, సంగీతం తదితర కళా, జ్ఞానంతో ఒకరికి ఆ విద్యలన్నింటిని ప్రసాధిస్తుందన్నారు. అందరిని ఆకర్షించే శక్తిగల తల్లి సర్వసిద్ధి మాతంగి అమ్మవారన్నారు. అమ్మవారిని పూజించడం వలన సకల కోర్కెలు తీరుతాయన్నారు.

## భక్తి శ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు



**బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. 32 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. దొడ్ల కోదండ రామిరెడ్డి చిన్నారులకు పెన్సిళ్ళు బాక్స్‌లు అందజేశారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్, ప్రిన్సిఫల్ సురేఖ, విశ్రాంత ఉపాధ్యాయులు పణితి .రమణయ్య, చేపూరు చలమయ్య, నరసింహులు, చెన్నయ్య,నారా యణమూర్తి, నాగేశ్వరశర్మ, దర్శి వెంకటేశ్వర్లు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో అవకతవకలు



**ఉలవపాడు,ఫిబ్రవరి14,ప్రభాతవార్త** ఉలవపాడు మేజర్ పంచాయతీలో ఉపాధిహామీ పథకం గ్రామసభ బుధవారం ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమం ఉలవపాడు గ్రామ సర్పంచ్ మానికల నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉలవపాడు మేజర్ పంచాయతీలో ఉపాధి హామీపనులు జరిగాయని వీటి గురించి తనిఖీ బృందం తనిఖీ చేసిందని ఆయన తెలిపారు.తనిఖీ బృందం విజయ్‌కుమార్ మాట్లాడుతూ వాలంటీర్లు,ఉపాధి హామీపథకంలో వారానికి 3సార్లు మాత్రమే పని చేయాలని అలా కాకుండా కొందరు వాలంటీర్లు 3రోజుల కంటే ఎక్కువగా పనిచేశారని తనిఖీల్లో తేలిందని ఆయన తెలియజేశారు.ఆశావర్కర్స్ మండల రెవెన్యూ వీఆర్ఏలు కూడా ఉపాధిహామీపథకంలో పనులు చేయడానికి అనర్హులని అలాంటి వారికి నగదు చెల్లింపులు జరిగాయని ఈ తనిఖీల్లో వెల్లడైందని ఆయన తెలిపారు.దీనిబట్టి ఉపాధిహామీపథకంలో అవకతవకలు జరిగాయని ఆయన గ్రహించారు.వీటిని ఈ నెల 23వ తేదీ మండలం మొత్తం మీద గ్రామసభ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.